

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా పశ్చిమ గోదావరి జిల్లా

సోమవారం,11 ఆగస్టు 2025

8 పేజీలు



## 13న మాజీ సీఎం జగన్ భీమవరం రాక

**ఉంగుటూరు,మేజర్‌న్యూస్:** ఉంగుటూరు మాజీ శాసనసభ్యులు పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు)కుమార్తె వివాహా వేడుకలు ఈనెల 13వ తేదీ బుధవారం భీమవరంలో జరుగను న్నాయి. ఈకార్యక్రమానికి మాజీ ముఖ్య మంత్రి, వైస్సార్సీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి హాజరవుతున్నారు. భీమవరం విఎస్ఎస్ గార్డెన్స్ ఫంక్షన్ హాల్‌లో 13వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరిగే కార్యక్రమంలో వైయస్ జగన్‌పాల్గొంటారని పార్టీవర్గాలు వెల్లడించాయి. కనుక వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు సమాచారం నిమిత్తం తెలియపర్చుడమైదని పేర్కొన్నారు.

## ప్రజలకు తప్పని
# కరెంటు కష్టాలు

### బిల్లుల మోత - సంక్షేమ పథకాలలో కోత ?



**ఏలూరు,సూర్యబ్యూరో :** అధికారంలోకి వస్తే కరెంటు చార్జీలు పెంచమని కూటమిన్ నేతలు చెప్పిన మాటలు గడప దాటాయి.ప్రతినెలవిపరీతంగా వచ్చే కరెంటు బిల్లుల మోతతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు విలవిలలాడి పోతున్నారు. ఎక్కడ సంక్షేమ పథకాలు ఆగిపోతాయో అని ఆందోళన చెందుతున్నారు. ఒక వైపున అధిక కరెంటు చార్జీలు చెల్లించలేక, మరోవైపున సంక్షేమ పథకాలు ఆగిపోతాయేమో అనే భయాం దోళనల మధ్య కొత్తగా స్మార్ట్ మీటర్ల గోలవచ్చి పడింది .గతంలో వందలలో ఉన్న బిల్లు వేల రూపాయలకు మారింది. ఉదాహరణకు ఒక బిల్లు పరిశీలిస్తే ఎనర్జీ చార్జీలు 1313.15 రూపాయలు కాగా, రకరకాల చార్జీల భారం మోపి మొత్తం 1906 రూపాయలుగా బిల్లు వచ్చిందని,ఈవిధంగా అందరికీ అధిక మొత్తంలో బిల్లులు వస్తున్నాయని ప్రజలువాపోతున్నారు. ఇందులో ఫిక్స్ చార్జీలు 115, కస్టమర్ ఛార్జీలు 45,ఈడీ చార్జీలు 173, ఈడిఐ ఎన్‌టి 2.87,ఎఫ్‌పిపిసిఏ చార్జీలు మూడురకాలుగాభారంమోపారు. 58.33 రూపాయలు, 83 రూపాయలు,115.36 రూపాయలు బిల్లు వేశారు. మొత్తం 196 రూపాయలు చెల్లించాలని బిల్లు కలెక్టర్ బిల్లు ఇచ్చి వెళ్లారు. ఈబిల్లు ఒక ఉదాహరణ మాత్రమే అని చెప్పవచ్చు. కానీ గతంలో వచ్చే బిల్లు కన్నా ఈ మధ్యకాలంలో వస్తున్న బిల్లులు అధిక మోతతో ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. మరోవైపున 300 యూనిట్లు దాటితే తల్లికి వందనం వంటి సంక్షేమ పథకాలు, రేషన్‌కార్డు,పెన్షన్ వంటివి ఆగిపోతున్నాయి. దీనికి తోడు మళ్ళీ అదనంగా రాష్ట్ర ప్రజలపై మరో 12 వేల కోట్ల రూపాయల అదనపు భారం ప్రభుత్వం విధించబోతుందంటూ వామపక్షాలు ఇప్పటికే ప్రజాక్షేత్రంలో ఆందోళనలు

- తరువాయి 2లో..



## భద్రాచలం-కొవ్వూరు
# రైల్వేలైన్ డీపీఆర్ సిద్ధం

### - ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి

**ఢిల్లీ/ఏలూరు,మేజర్‌న్యూస్:** భద్రాచలం కొవ్వూరు రైల్వే లైన్ డీపీఆర్ సిద్ధం అయ్యిందని, త్వరలోనే పనులు మొదలవ్వబోతున్నాయని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడించారు. ఈమేరకు మీడియాకు ఒక ప్రకటన విడదల చేసిన ఏలూరు ఎంపీ. ఈ రైల్వే లైనుకోసం గత పార్లమెంటు బడ్జెట్ సమావేశాల్లోనే ఈ ఏడాది ఏప్రిల్ 2వ తేదీన పార్లమెంట్‌లో కేంద్ర రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లి, ప్రాజెక్టు పూర్తి చేసేందుకు త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరిన విషయాన్ని గుర్తు చేశారు. ఏలూరు లోక్‌సభ పరిధిలోని చింతలపూడి, పోలవరం అసెంబ్లీ నియోజకవర్గాలతోపాటు, పాత ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా గోపాలపురం, కొవ్వూరు నియోజకవర్గాల ప్రజలు కూడా ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న ?భద్రాచలం-కొవ్వూరు రైల్వేలైన్ పనులను

- తరువాయి 2లో..

# బెల్ట్ షాపులను రద్దు చేయండి

### - పి.రాజవరంలో మహిళల ఆందోళన
### - మద్యానికి బానిసైన భర్తలతో ప్రాణహాని



**జీలుగుమిల్లి,మేజర్‌న్యూస్ :** మద్యానికి బానిసైన భర్తలతో ఏ సమయాన ఏం జరుగుతుందో అని భయాందోళన చెందుతున్నామని మద్యం బెల్ షాపులను తక్షణమే తొలగించాలని మహిళలు డిమాండ్ చేశారు. ఆదివారం పి.రాజవరం గ్రామంలో బెల్ట్ షాపులను తొలగించాలని మహిళలు ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ గ్రామంలో ఎస్సీలు ఎస్టీలు సుమారు 200 కుటుంబాలు ఉండగా మూడు మద్యం బెల్ట్ షాపులను ఏర్పాటు చేసి 24 గంటలు మద్యం విక్రయించడంతో గ్రామంలో ఉన్న మగవారు మద్యానికి బానిసలైపో యారని మహిళలు ఆవేదన వ్యక్తం చేశారు. ఇటీవల ఒక యువకుడు మద్యానికి బానిసై మరణిస్తే గ్రామమంతా ఆందోళన చేయడంతో రెండు రోజులు మాత్రమే బెల్ట్ షాపులను మూసివేసారని పేర్కొన్నారు. అంతేకాకుండా గత వారం రోజుల క్రితం మద్యానికి బానిసైన భర్త తన భార్యను కత్తితో నరికేశాడు స్థానికు లంతా సకాలంలో స్పందించడంతో ప్రాణాపాయం నుంచి ఆ మహిళ బయటపడింది. ఆ మహిళను హత్యాయత్నం చేసిన భర్త పరారీ కావడం కుటుంబ బాధ్యతను ఆమె ఎలా మోస్తుందంటూ ఆ మహిళలు ప్రశ్నిస్తున్నారు. 200 మంది జనాభా ఉన్న గ్రామంలో మూడు బెల్ట్‌షాపులు24గంటలు నిర్వహి స్తుంటే అధికారులు కన్నెత్తిన చూడడం లేదని ఆరోపించారు. బెల్టుషాపునిర్వాహకులను మూసివేయాలని తామంతా ఆందోళన చేస్తే ఉన్నతాధికారులకు మామూలు ఇస్తున్నాం దిక్కున చోట చెప్పుకోండి అంటూ తమపై దౌర్జన్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు స్పందించక పోతే దీన్ని ఉద్యమముగా తామేచర్య తీసుకుంటామని హెచ్చరిస్తున్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సోయం కాంతమ్మ, కంగాల నాగమణి, మొలుగుమాటి నాగమణి,తాటి రాధా, సోడెంఅరుణ,తాటి సుధారాణి,తాటి నాగమణి తదితర మహిళలకు పాల్గొన్నారు.

## మెడికల్ కౌన్సిల్ నిబంధనలు
# కఠినంగా అమలు చేయాలి

### - రిజిస్ట్రేషన్, రెన్యువల్‌లు లేకపోతే నకిలీ వైద్యుల బెడద
### - కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ

**కాళ్ళ /భీమవరం,మేజర్‌న్యూస్ :** వైద్య వృత్తిలో ఉన్న ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులోగా రిజిస్ట్రేషన్ ,రెన్యువల్ చేసుకునేలా ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ నిబంధనలను కఠినంగా అమలు చేస్తేనే నకిలీ వైద్యులను నిరోధించవచ్చని కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. రిజిస్ట్రేషన్, రెన్యువల్‌లు సక్రమంగా లేకపోతే నకిలీ వైద్యులు పెరిగిపోయే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. ఆదివారం కాళ్ళ మండలం పెదఅమిరంలోని మిత్రా మెడికేర్ ఆసుపత్రి వద్ద ఏపీ మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి రిజిస్ట్రేషన్, రెన్యువల్ కేంద్రాన్ని కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ సందర్శించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వైద్య రంగానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నాయని, ప్రధాని నరేంద్ర మోడీ ప్రజల ఆరోగ్య భద్రత కోసం ఆయుష్మాన్ భారత్ వంటి పథకాలను ప్రవేశపెట్టారని గుర్తు చేశారు. జిల్లా స్థాయిలోనే రిజిస్ట్రేషన్, రెన్యువల్ క్యాంపులు ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన



కౌన్సిల్‌ను ప్రశంసించారు. గతంలో ఈఅవకాశం రాష్ట్రస్థాయిలో మాత్రమే ఉండేదని,ఇప్పుడు జిల్లా స్థాయిలో కల్పించడం వల్ల వైద్యులకు సౌలభ్యంగా ఉంటుందన్నారు. నకిలీ సర్టిఫికెట్లతో నకిలీ వైద్యులు గ్రామాల్లో, పట్టణాల్లో చేసే వైద్యం ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారుతోందని, అందువల్ల వైద్యులందరూ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో ఇప్పటికీ కేవలం 50 శాతం మంది వైద్యులు మాత్రమే రెన్యువల్ చేయించు కోవడం సరైన పద్ధతి కాదని, మెడికల్ కౌన్సిల్ దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని

- తరువాయి 2లో..

# భీమవరంలో నిధి అగర్వాల్ సందడి

**– ఏకాధి సిల్వర్ జ్యువెలరీ కొత్త షోరూమ్ ప్రారంభం**



భీమవరం,మేజర్ న్యూస్ : భీమవరంలో ఆదివారం సినీ హీరోయిన్ నిధి అగర్వాల్ సందడి చేస్తూ ఏకాధి సిల్వర్ జ్యువెలరీ నాలుగవ షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించారు. ఈ వేడుకలో ఎమ్మెల్యే పులపర్తి రామాంజ నేయులు (అంజి బాబు), ఏకాధి డైరెక్టర్ వేణు రాచకొండ, శివ చరణ్ వుప్పలంచి, సప్నా వుప్పలంచి మరియు ఫ్రాంచైజర్ తాతవర్తి అఖిల్ పాల్గొన్నారు. గ్రాండ్ ఓపెనింగ్‌కు సినీ నటి అభిమానులు, నగల ప్రియులు పెద్ద సంఖ్యలో హాజరై రద్దీ చేశారు. సాంప్రదాయ, పురాతన, ఆధునిక డిజైన్లతో కూడిన ఏకాధి వెండి ఆభరణాల కలెక్షన్‌ను నిధి అగర్వాల్ ఆసక్తిగా పరిశీలించారు. "వారసత్వం మరియు హస్తకళను ప్రోత్సహించే బ్రాండ్‌లో భాగం కావడం సంతోషంగా ఉంది. సంప్రదాయం ఆధునికత సమ్మేళనంతో ఏకాధి వెండి ఆభరణాలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయి" అని ఆమె తెలిపారు. రాజమండ్రి, నిజామాబాద్, హైదరాబాద్‌లో విజయవంతమైన షోరూమ్‌ల తరువాత భీమవరంలో నాలుగవ స్టోర్ ప్రారంభమవడం ఏకాధి బ్రాండ్‌కు మరో మైలురాయిగా నిలిచింది. ప్రారంభోత్సవం సందర్భంగా శ్రావణ మాసం పండుగ ఆఫర్‌లను అందుబాటులోకి తెచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. పెళ్లిళ్ళు, పండుగల కోసం ప్రత్యేకంగా రూపొందించిన ప్రీమియం హ్యాండ్‌క్రాఫ్ట్ వెండి ఆభరణాలు, పూజా వస్తువులు, గిఫ్ట్ ఐటమ్‌లు విస్తృతంగా అందుబాటులో ఉన్నాయని వారు పేర్కొన్నారు.

# దేవస్థానాల ఆలయ కమిటీ సభ్యుల ప్రమాణ స్వీకారం





ఏలూరు,మేజర్‌న్యూస్ : ఏలూరు దక్షిణపువీధి 12వ డివిజన్ శ్రీ మార్కండేశ్వర ఓంకార విశ్వేశ్వర, అయ్యప్ప స్వామి వారి దేవస్థానం ఆలయ కమిటీ చైర్మన్ ,ట్రస్ట్ బోర్డు సభ్యుల ప్రమాణ స్వీకారం వైభవంగా జరిగింది. ఆలయ కమిటీ చైర్మన్ గా అగ్గాల గాయత్రీ సుబ్రహ్మణ్యం ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) హాజరయ్యారు. బడేటి చంటి మాట్లాడుతూ కమిటీ సభ్యులు అందరూ కలిసి గుడి ప్రతిష్టను పెంచి ,ఆలయాన్ని అభివృద్ధి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారథి, ఈడా చైర్మన్ శివప్రసాద్, టిడిపి నగర ప్రెసిడెంట్ చోడే వెంకటరత్నం, సెక్రటరీ రెడ్డి నాగరాజు టిడిపి డివిజన్ ఇంచార్జ్ తవ్వ అరుణ కుమారి, కార్పొరేటర్ కర్రి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ కరణం గణేష్, జనసేన పార్టీ డివిజన్ ఇంచార్జ్ నగిరెడ్డి కాశీ నరేష్ నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా యూటీఎఫ్ 51వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



ఏలూరు,మేజర్‌న్యూస్ :జిల్లా యుటిఎఫ్ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ జన్మదిన వేడుకలు వైభవంగా జరిగాయి యుటిఎఫ్ ఆవిర్భవించి నేటికీ 51 వసంతాలు పూర్తి చేసుకుని 52 వసంతంలోకి అడుగుపెడుతున్న శుభ సందర్భాన కేంద్ర కార్యాలయంలో యూటీఎఫ్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సీనియర్ జిల్లా ఆడిట్ కమిటీ మెంబర్ తేరా ప్రసాద్ చేతుల మీదగా జెండా ఆవిష్కరణ చేసి అనంతరం జిల్లా అధినాయకత్వం ఉద్యమ ఆవశ్యకత వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షురాలు సుధారాణి, జిల్లా కోశాధికారి రంగమోహన్,జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ బంటు మోహన్,జిల్లా కార్యదర్శులు కమల్ కుమార్, అంజనాదేవి, జిల్లా కౌన్సిలర్లు కె.వి అప్పారావు,మరీదు లక్ష్మణ్ జిల్లా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కన్వీనర్ జిక్రియ వివిధ మండలాల ప్రధాన నాయకత్వం రామకృష్ణ,కెనడి,కిరణ్ కుమార్, రవికుమార్, షణ్ముఖి, జ్యోతి, రామలక్ష్మి,సుధా మరి కొంతమంది ఉద్యమ కామ్రేడ్స్ హాజరయ్యారు. సాంస్కృతిక కమిటీ ఆధ్వర్యంలో ఉద్యమ గీతాలను ఆలపించడం జరిగినది. ముగింపు ఉపన్యాసం జిల్లా ఆడిట్ కన్వీనర్ మోహన్ ఇచ్చారు.

# నేడు ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

**– మండల, డివిజనల్, మున్సిపల్ స్థాయిలకు విస్తరణ**



ఏలూరు,మేజర్ న్యూస్ : ప్రజా ఫిర్యాదుల పరిష్కారాన్ని మరింత వేగవంతంగా, ప్రజల దృష్టికి మరింత చేరువ చేయడం లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ సేవలను ఈ నెల 11వ తేదీ సోమవారం మండల ,డివిజనల్,మున్సిపల్ స్థాయిల్లో కూడా నిర్వహిస్తు న్నట్లు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి తెలిపారు. అదేవిధంగా జిల్లా స్థాయిలో కలెక్టరేట్ గోదావరి సమావేశం మందిరంలో ఉదయం 10 గంటల నుంచి యధావిధిగా పిజిఆర్ఎస్ కార్యక్రమం నిర్వహించ బడుతున్నారు. ఇప్పటివరకు జిల్లా స్థాయిలో అమలవుతున్న ఫిర్యాదుల స్వీకరణ వ్యవస్థను ప్రభుత్వం ఇప్పుడు వికేంద్రీకరించింది. ఇది ద్వారా ప్రజలు తమ ఫిర్యాదులను సమీప మండల కార్యాలయాల్లో, డివిజనల్ కార్యాలయాల్లో, లేదా మున్సిపల్ కార్యాలయాల్లో నేరుగా సమర్పించుకోవచ్చు.అలాగే, ఇంటి నుంచే ఆన్‌లైన్ ద్వారా ఫిర్యాదు చేసేందుకు, ప్రభుత్వం అందించిన అధికారిక వెబ్‌సైట్: https://meekosam.ap.gov.in ఫిర్యాదు నమోదు, ఫిర్యాదుల స్థితి తదితర సమాచారం తెలుసుకోవాలంటే, 1100టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేయవచ్చు. ఈ వ్యవస్థ వల్ల ప్రజల సమస్యలు తక్షణమే సంబంధిత అధికారులకు చేరి, సమయానుకూలంగా పరిష్కారమవు తాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు గుర్తించి పూర్తి స్థాయిలో ఉపయోగించుకోవాలని ఆమె కోరారు.

## ప్రజలకు తప్పని కరెంటు కష్టాలు

మొదటిపేజి తరువాయి

నిర్వహిస్తున్నాయి. ఇక స్మార్ట్ మీటర్లపై ప్రజలు ఆందోళన చెందవద్దని విద్యుత్ శాఖ అధికారులు తెలుపుతున్నారు. స్మార్ట్ మీటర్లపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆయా జిల్లాల ఏపీ ఈపీడీసీఎల్ అధికారులకు సిఎండి ఆదేశాలిస్తున్నారు. సెల్‌ఫోన్ ముందుగా రీఛార్జ్ చేసుకున్నట్లుగానే స్మార్ట్ మీటర్లకు ముందుగా నగదు చెల్లించాలనే తదితర గందరగోళ నిబంధనలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రస్తుతం మార్కెట్లోనిత్యవసర సరుకులు నింగినటుతున్నాయి. బియ్యం, కూరగాయల ధరలు, వంట నూనెలు, కందిపప్పు పంచదార టీ పొడులు వంటి సరుకులు, వంట గ్యాస్ ధరతో పాటు చివరకు పాలు,పెరుగు కూడా రకరకాల అధిక ధరలకు లభిస్తున్నాయి. పరిస్థితులలో వచ్చే అధిక కరెంటు బిల్లులతో, కుటుంబానికి నెలకు వచ్చే చాలీచాలని ఆదాయంతో జీవన గమ్యాన్ని చేరుకోలేక సామాన్య ప్రజలు సతమతమవుతున్నారు. కనుక ప్రభుత్వం విద్యుత్ చార్జీలమోతతగ్గించాలని,అసలు బిల్లుతో పాటు సర్‌చార్జీల భారాన్ని తీసివేయాలని ప్రజలు కోరుతున్నారు.

## భద్రాచలం-కొవ్వూరు రైల్వేలైన్ డీపీఆర్ సిద్ధం

మొదటిపేజి తరువాయి


ఇప్పటికైనా మొదలు కాబోతుండటం చాలా సంతోషంగా ఉందని ఎంపీ పుట్టా మహేష్ అన్నారు. సత్తుపల్లి నుంచి అశ్వారావుపేట, జంగారెడ్డిగూడెం, దేవరపల్లి మీదుగా కొవ్వూరు వరకూ 118.9 కిలోమీటర్ల మేర నిర్మించాల్సిన రైల్వే లైన్ కు దాదాపు రూ.1,695.71 కోట్ల వ్యయం అవుతుందని అంచనా వేయగా, ఈ ఖర్చును పూర్తిగా రైల్వే శాఖ భరించాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున కోరినట్లు పుట్టా మహేష్ చెప్పారు. దీనితో విశాఖపట్నం – హైదరాబాద్ మధ్య 100కు పైగా కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. ఎన్నో ఏళ్లుగా పెండింగ్ లో ఉండిపోయిన ఈ ప్రాజెక్టు కోసం ఏడాదికాలంగా తన వంతు కృషి చేశానని, పార్లమెంటులో తనకు మాట ఇచ్చిన ప్రకారం కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చర్యలు తీసుకున్నందుకు ఏలూరు పార్లమెంటు ప్రజల తరపున ప్రధాని నరేంద్రమోడీకి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు,ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్‌కు, కేంద్రమంత్రి అశ్విని వైష్ణవ్ కు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు ధన్యవాదములు తెలిపారు. రైల్వే అధికారులు పంపిన డీపీఆర్‌ను ఆమోదించి, పనులు త్వరగా మొదలు పెడతారని ఆశిస్తున్నట్లు ఎంపీ తెలిపారు.

## మెడికల్ కౌన్సిల్ నిబంధనలు కఠినంగా అమలు చేయాలి

మొదటిపేజి తరువాయి

ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ శ్రీహరిరావు మాట్లాడుతూ,దేశంలో తొలిసారిగా జిల్లా స్థాయిలో రీ-రిజిస్ట్రేషన్, రెన్యువల్ చేసుకునే అవకాశాన్ని ఆంధ్రప్రదేశ్‌లో మాత్రమే అమలు చేస్తున్నామ న్నారు. జూన్ 7న విజయనగరంలో ప్రారంభమైన ఈ ప్రత్యేక కార్యక్రమం ప్రతి శని, ఆదివారాల్లో అన్ని జిల్లాల్లో నిర్వహిస్తుం న్నామని ఆయన వివరించారు. గతంలో రీ-రిజిస్ట్రేషన్ ఫీజు రూ.40 వేల నుంచి రూ. 50 వేలు ఉండేదని, ఇప్పుడు 75 సంవత్సరాలలోపు వారికి రూ. 8,000, ఆ పైబడిన వారికి రూ. 6,000గా తగ్గించినట్లు ఆయన చెప్పారు. గతంలో రెన్యువల్ ఐదేళ్ల తర్వాత మాత్రమే సాధ్యమయ్యేదని, ఇప్పుడు 3 నెలల ముందుగానే చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ మెడికల్ కౌన్సిల్ సభ్యురాలు డాక్టర్ చుండూరి మల్లీశ్వరి, డాక్టర్ చుండూరి సాయిబాబా,బీజేపీ జిల్లా అధ్యక్షురాలు శ్రీదేవి, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ పాల్గొన్నారు.

## కూల్ డ్రింక్ బాటిల్స్ లారీ బోల్తా



పెదపాడు,మేజర్ న్యూస్ : కూల్ డ్రింక్ బాటిల్స్ లోడుతో వెళ్తున్న ట్రాలర్ లారీ డివైడర్ ఎక్కి తిరగబడింది ఈ ఘటన కలపర్రు ఫ్లైఓవర్ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. విజయవాడ నుండి విశాఖపట్నంకు ఈ లారీ వెళ్తుంది. లారీ బోల్తా పడిన ఘటనలో డ్రైవర్‌కు క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యాయి. డ్రైవర్ పరారీలో ఉండగా క్లీనర్ చికిత్స పొందుతున్నాడు. లారీ రోడ్డుకు అడ్డంగా పడిపోవడంతో హైవే సేఫ్టీ సిబ్బంది ట్రాఫిక్‌ని క్లియర్ చేశారు.

# గీత కార్మికుల అభివృద్ధికి సి ఎం చంద్రబాబు కృషి





**ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్**

**గీత కార్మికులకు 10 శాతం రిజర్వేషన్లు చారిత్రక అధ్యాయం**

**: డా.దాసరి శ్యామ్ చంద్ర శేషు**

**కామవరపుకోట, మేజర్ న్యూస్ :** రావికంపాడు గ్రామంలో సర్పంచ్ వేముల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బీసీల ఆత్మీయ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు సొంగ రోషన్ కుమార్ విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలోనే ఎవరూ చేయని విధంగా కూటమి ప్రభుత్వం బీసీలకు పెద్దపీట వేస్తూ వారి అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో గీత కార్మికుల సహా చేనేత నాయి బ్రాహ్మణ మత్స్యకార అనేక బీసీ కులాలకు పెద్దపీట వేస్తూ వారి రాజకీయ ఆర్థిక అభివృద్ధికి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. మునిపెన్నడూ లేనివిధంగా 47 వేల కోట్ల రూపాయల నిధులను బడ్జెట్లో కేటాయించి బీసీలపై ఆయనకున్న చిత్తశుద్ధిని తెలియజేశారని, ప్రతిపక్షంలో ఉండగా టిడిపి, జనసేన అధినేతలు ఇచ్చినటువంటి హామీలను నేడు అధికారంలోకి వచ్చాక అమలుపరుస్తున్నారని అన్నారు. గీత కులాలకు 10 లక్షల రూపాయలు ప్రమాదబీమా, 50 ఏళ్లకే పెన్షన్, ప్రమాదవశాత్తు అంగవైకల్యం నుంచి వయసుతో సంబంధం లేకుండా పెన్షన్ ఇవ్వడం వంటి అనేక కార్యక్రమాలు చేపట్టారని ఎమ్మెల్యే రోషన్ కుమార్ అన్నారు. దాంతోపాటు మద్యం షాపుల్లో బార్ల లైసెన్స్‌లో 10 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేటాయింపులు చేయడం ఈ కులాల పట్ల ముఖ్యమంత్రికి ఉన్న చిత్తశుద్ధి తెలియజేస్తుందని అన్నారు. టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు మాట్లాడుతూ గతంలో ప్రతిపక్ష నేతగా ఈ ప్రాంతానికి విచ్చేసిన చంద్రబాబు నాయుడు అప్పుడు ఇక్కడ ఇచ్చినటువంటి హామీ ప్రకారం గీత కార్మికులకు మద్యం షాపుల్లో 10 శాతం రిజర్వేషన్ కల్పించడంతోపాటు ఫీజులో కూడా ఫీజులో కూడా 50 శాతం రాయితి ఇవ్వడం, అదేవిధంగా ఇప్పుడు విడుదల చేసిన బార్ల లైసెన్స్‌లో కూడా 50 శాతం ఫీజు రాయితీతో పాటు 10 శాతం కేటాయింపులు చేయడం గీత కార్మికుల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ఉన్న హితోదికమైన ప్రేమను తెలియజేస్తుందని అన్నారు.

మాజీ ఎమ్మెల్యే గంటా మురళి రామకృష్ణ మాట్లాడుతూ బీసీలు అంటే తెలుగుదేశం అని తెలుగుదేశం అంటే బీసీలని తెలుపుతూ బీసీలు ఎల్లప్పుడూ తెలుగుదేశం కోసం పనిచేస్తే తెలుగుదేశం బీసీల ఆర్థిక అభివృద్ధి కోసం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర శెట్టిబలిజ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చిట్టిబోయిన రామలింగేశ్వర రావు మండల పార్టీ అధ్యక్షుడు ఏలూరి హరి సీనియర్ నాయకులు కోనేరు సుబ్బారావు సాయిలు సత్యనారాయణ పిల్లల శ్రీనివాస్ యాదవ్ బోసా సత్యనారాయణ తూటికుంట దుర్గారావు డోలా విజయ్ జనసేన నాయకులు చాణక్య విజయ్ మారిశెట్టి చిట్టెమ్మ భారతి తూటికుంట రాము కొప్పెర్ల నాగరాజు హనుమంతు కొనకళ్ళ రాజు శ్రీనివాస్ యాదవ్ సత్య యాదవ్ తదితరులు ప్రసంగించారు. అనంతరం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. అనంతరం గీత కార్మికులను ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ ఆధ్వర్యంలో సత్కరించారు.

# ‘దేశం, నేత నాయుడును మర్యాదపూర్వకంగా కలిసిన ఏఎంసీ చైర్మన్



**నరసాపురం, మేజర్‌న్యూస్ :**తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి,కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజా రామ్మోహన్ నాయుడు ని ఇటీవలే నూతనంగా నియమితులైన పాలకొల్లు ఏఎంసి చైర్మన్ కోడి విజయభాస్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. శనివారం నరసాపురం నాయుడు స్వగృహంలో ఈ కార్యక్రమం జరిగింది. విజయ భాస్కర్‌ను నాయుడు శాలువాతో సత్కరించారు. మరింత ఉన్నత స్థితి అభివృద్ధి కావాలని ఆయన ఆకాంక్షించారు. పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి ఎప్పుడు గుర్తింపు ఉంటుందని, చంద్రబాబు నాయుడు కష్టపడే వారికి ప్రాధాన్యతను ఇస్తారని నాయుడు అన్నారు. ఈ సందర్భంగా నరసాపురం,పాలకొల్లు నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి అందరూ ఐక్యంగా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంకు భాస్కర్ నాయుడు,చామకూరి బ్రదర్స్,లక్కు శ్రీను,బందారు మోహన్ తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నడిగుడిలో పేకాట స్థావరంపై పోలీసుల దాడి : నలుగురి అరెస్టు



**కుక్కునూరు, మేజర్‌న్యూస్:** కుక్కునూరు మండలం నడిగుడి గ్రామములో పేకాట స్థావరంపై కుక్కునూరు ఎస్ఐ రాజా రెడ్డి వారి సిబ్బందితో కలిసి దాడి చేసి పేకాట ఆడుతున్న నలుగురుని అదుపులోనికి తీసుకున్నారు. వారి వద్ద నుండి నగదు స్వాధీనం చేసుకున్నారు. పోలవరం డీఎస్పీ ఎం.వెంకటేశ్వరరావు ఆదేశాల మేరకు, కుక్కునూరు ఇన్స్పెక్టర్ ఎం. రమేష్ ఆధ్వర్యంలో, కుక్కునూరు ఎస్ఐ రాజా రెడ్డి సిబ్బందితో కలిసి పేకాట స్థావరంపై దాడి నిర్వహించారు. ఎస్ఐకి రాబడిన సమాచారం పై కుక్కునూరు మండలం నడిగూడెం గ్రామ శివారులోని అడవి ప్రాంతంలో పేకాట ఆడుతున్న వారిపై దాడి చేసి నలుగురిని వ్యక్తులను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ. 21 వేల నగదు స్వాధీనం చేసుకుని, వారి పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాజా రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజా రెడ్డి మాట్లాడుతూ మారుమూల ప్రాంతాలలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే, ఎవరైనా ఇలాంటి కార్యకలాపాలను గమనించినప్పుడు వెంటనే డయల్ 112కి సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతామని కుక్కునూరు ఎస్సై రాజా రెడ్డి పేర్కొన్నారు.

# కోలాహలంగా గంగానమ్మ జాతర





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్:** ముదినేపల్లి మండలం వడాలి గ్రామంలో పద్మశాలి బజారులో శ్రావణమాసం ఆదివారాన్ని పురస్కరించుకొని గ్రామదేవత గంగానమ్మ తల్లి జాతర (వారాల పండుగ) కోలాహలంగా, కనులపండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు గంగానమ్మ అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి పూజలు నిర్వహించారు. మొక్కులు తీర్చుకున్నారు. ఊరేగింపుగా వెళ్ళిన యువకులు, భక్తులు నిర్వహించిన కర్రసాధన, సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షణీయంగా నిలిచాయి. అనంతరం బలుసులమ్మ తల్లి గుడికి ఊరేగింపుగా వెళ్లి మొక్కులు తీర్చుకున్నారు. మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు మార్నోతి మాధవరావు , ఇమ్మంది శ్రీనివాసరావు , దములూరి నిరంజనరావు , పందిరి శ్రీనివాసరావు, పద్మశాలి బజార్ యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కోడిపందాల శిబిరంపై పోలీసులు దాడి

# :10 మందిపై కేసు నమోదు



**ద్వారకాతిరుమల, మేజర్‌న్యూస్:** ఏలూరు డిఎస్పి డి.శ్రావణ్ కుమార్ ఆదేశాలపై భీమడోలు సిఐ యు జే విల్సన్ ఆధ్వర్యంలో ఆదివారం ద్వారక తిరుమల ఎస్ఐ సుధీర్ కి రాబడిన సమాచారం మేరకు వారి సిబ్బందితో కలిసి ద్వారక తిరుమల మండలం ఐఎస్ మలసాని కుంట గ్రామం శివారులో కోడి పందేల స్థావరంపై దాడులు నిర్వహించారు. 10 మంది వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి 8 మోటార్ సైకిళ్లు,రూ.4,770లను స్వాధీనం చేసుకొని వారిపై ద్వారక తిరుమల పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లుగా ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ద్వారక తిరుమల ఎస్ఐ సుధీర్ మాట్లాడుతూ గ్రామాలలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు అనగా కోడి పందాలు, పేకాట లు నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా కోడిపందాలు పేకాటలో నిర్వహిస్తున్నటు వంటి సమాచారాన్ని డయల్ 112 కు గాని లేదా ద్వారక తిరుమల ఎస్సై ఫోన్ నెంబర్ 9440796653 నకు సమాచారం అందించిన ఎడల చట్ట ప్రకారం జూదరులపై చర్యలు తీసుకుంటామని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# 4 సొసైటీలకు త్రిసభ్య కమిటీలు



**పాలకోడేరు, మేజర్‌న్యూస్ :** పాలకోడేరు మండలంలోని నాలుగు వ్యవసాయ సహకార సంఘాల (సొసైటీ)లకు త్రిసభ్య కమిటీలను నియమిస్తూ ప్రభుత్వం ఆదివారం ఉత్తర్వులు జారీ చేసింది. శృంగవృక్షం సొసైటీ త్రిసభ్య కమిటీ చైర్ పర్సన్‌గా కలిదిండి కృష్ణంరాజు (బుజ్జి), సభ్యులుగా కడలి రంగారావు, వీరవల్లి శ్రీనివాసకుమార్, పాలకోడేరు చైర్ పర్సన్‌గా కొత్త పల్లి నాగరాజు, సభ్యులుగా యర్రా అప్పారావు, పాలా నాగ గంగాధరరావు, కుముదవల్లి చైర్ పర్సన్‌గా బుద్ధరాజు బలరామకృష్ణంరాజు, సభ్య లుగా పి.సూర్యారావు, భూపతిరాజు మధుమోహనరాజు, విస్సాకోడేరు సొసైటీ చైర్ పర్సన్‌గా నంబూరి వెంకట రామాం జనేయవర్మ(బాలాజీరాజు), సభ్యులుగా సంగారెడ్డి విజయలక్ష్మి, బైరెడ్డి శ్రీను నియమితులయ్యారు.

# పి.రాజవరంలో మురికినీటి దుర్గంధానికి విముక్తి లేదా?



**జీలుగుమిల్లి, మేజర్ న్యూస్ :** ప్రభుత్వాలు మారుతున్నాయి కొత్త ప్రభుత్వాలు వస్తున్నాయి చంద్రబాబు నాయుడు ప్రభుత్వం చూసాం జగన్ ప్రభుత్వం చూసాం మళ్లీ చంద్రబాబు నాయుడు ప్రభుత్వం వచ్చింది కానీ రహదారిపైనున్న మురికి గుంటకు విముక్తి లేదు దాని నుంచి వచ్చే దుర్గందానికి విముక్తి లేదు అంటున్నారు. గ్రామస్తులు.ఏ దేవుడైనా కరుణిస్తే ఈ రహదారిపైనున్న గొయ్యిని పూడ్చి దుర్గంధం లేకుండా స్వచ్ఛమైన గాలి పీల్చుకునే అవకాశం కల్పించమని వేడుకోవాలి అనుకుంటున్నామంటున్నారు గ్రామస్తులు. మండలంలోని పి రాజవరం గ్రామంలో గ్రామానికి నడిబొడ్డున ప్రధాన రహదారిపై సుమారు దశాబ్ద కాలం క్రితం గొయ్యిపడింది. రహదారికి ఇరువైపులా నివాసాలు ఉండే కుటుంబాలు వాడుకున్న నీరు, వర్షపు నీరు గొయ్యి నిండిపోతుంది వాహనాల రాకపోకల సమయంలో అవి అటు ఇటు కదిలినప్పుడు దాని నుండి వచ్చే దుర్వాసనను భరించలేక పోతున్నామని స్థానికులు వాపోతున్నారు. దశాబ్ద కాలంగా రెండు ప్రభుత్వాలను చూసాం స్థానికంగా ఉన్న గ్రామపంచాయతీ అధికారులకు విన్నవించాం ఆ రహదారి పని తమది కాదంటున్నారు పంచాయతీ అధికారులు. చేసేది ఏమీ లేక ప్రస్తుతం గ్రామంలో చందాలు వేసుకుని మరమ్మతులు చేయాలని ప్రయత్నాలు చేస్తున్నట్లు గ్రామస్తులు వాపోతున్నారు. కొందరి నుంచి చందాలు వసూలు అయ్యాయని మరో రెండు రోజుల్లో గ్రామంలోని అందరి వద్ద నుండి చందాలు వచ్చాక గొయ్యిని పూడుస్తాము అంటూ గ్రామస్తులు పేర్కొనడం గమన రహం!

# తల్లిపై కసాయి కొడుకు కత్తితో దాడి





**కొయ్యలగూడెం,రూరల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన కొయ్యలగూడెం పట్టణంలో కన్నకొడుకే తల్లిని కత్తితో నరికిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణానికి చెందిన జక్కు లక్ష్మి నరసమ్మ 44అనే మహిళ పట్టణంలో కూరగాయల అమ్ముతూ చిరు వ్యాపారం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తుంటుందని,ఈమెకు కొడుకుకి మధ్య ఉన్న ఘర్షణలో ఆమెను తన కొడుకు శివాజీ,30సంవత్సరాలు, ఆదివారం నడిరోడ్డు పైన కత్తితో తలపై, మెడపై, చేతి వేళ్ళ,నడుం బాగాన్న నరకడంతో, ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్లగా,వైద్యులు అందుబాటులో లేకపోయినప్పటికీ ఏఎన్ఎం, కాంపౌండర్ ఫస్ట్ ఎయిడ్ చేయడంతో,మెరుగైన వైద్యం కోసం ఆమె బంధువులు ఆమెను ప్రైవేటు ఆసుపత్రికి, ప్రైవేటు అంబులెన్స్ లో తరలించారు.

# ద్వారకాతిరుమల సొసైటీ చైర్ పర్సన్‌గా పోలిన శ్రీనివాసరావు



**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** ద్వారకతిరుమల సొసైటీ చైర్మన్ గా ఎన్నికైన పోలిన శ్రీనివాసరావు స్వగృహం వద్ద శుభాకాంక్షలు తెలిపిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు ఫోన్‌లో శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు,భారీ కేకు కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఆప్కాబ్ చైర్మన్ గన్ని వీరాంజనేయులు ని సొసైటీ చైర్ పర్సన్ పోలిన శ్రీనివాసరావు మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ దుశ్యాలువా కప్పి స్వామివారి ప్రసాదాలను స్వామి వారి జ్ఞాపకను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు లంకా సత్యనారాయణ,మండల పార్టీ సీనియర్ నాయకులు మల్లిపెద్ది వెంకటేశ్వరరావు,మాజీ ఎంపీపీ ఏపూరిదాలయ్య,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మట్టపర్తి రూపేష్ కుమార్,టిడిపి నాయకులు గ్రామ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఐదుగురు పేకాటరాయుళ్ల అరెస్టు


**పెదవేగి,మేజర్ న్యూస్:** పేకాట శిబిరంపై పోలీసులు దాడి చేసి ఐదుగురు పేకాటరాయుళ్ళను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.8,100 నగదు స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటన పెదవేగి మండలం ఏడవ మైలు వద్ద ఆదివారం రాత్రి చోటుచేసుకుంది.ఈ దాడిలో పెదవేగి రామకృష్ణ సిబ్బంది పాల్గొన్నారు. పేకాట రాయుళు ్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు.

# దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చాలి



**ఏలూరు మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా ఎస్‌సిఆర్‌పిఎస్, ఏఐఏవై ఎస్ రాష్ట్ర కార్యాలయంలో 1950 రాష్ట్రపతి ఆర్డర్ పై డాక్టర్ మెండం సంతోష్ కుమార్ అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డా మెండం సంతోష్ కుమార్ మాట్లాడుతూ ఈ దేశ పౌరులకు భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 25 ప్రకారం మత స్వేచ్ఛ, ఆర్టికల్ 14ప్రకారం సమానత్వం, ఆర్టికల్ 21 ప్రకారం జీవించే హక్కు కల్పించబడింది కానీ షెడ్యూల్ కులాల క్రైస్తవులకు మతం పాలకులు ఎస్సీ హెూదా కల్పించపోవటం రాష్ట్రపతి ఆర్డినెన్స్ ఆగస్టు 10 1950 నీ ఇస్తే ప్రజాస్వామ్య దేశంలో భారత ప్రభుత్వం ఏర్పడింది.1952లో ఆనాటినుండి ఈ ఆర్టికల్ పై ఏ విధమైన కార్యచరణ జరగకపోవడం బాధాకరమని అన్నారు. రాజ్యాంగ ధర్మ పరిషత్ వ్యవస్థాపకులు డాక్టర్ ఎన్ ఏ డి పాల్ మాట్లాడుతూ ఈ దేశంలో ఏ కులం అయినా సరే క్రైస్తవ మతం తీసుకున్నట్లయితే వాళ్లకు ఏ విధమైన వివక్ష లేదు కానీ ఎస్సీ సామాజిక వర్గంలో క్రైస్తవ మతం తీసుకున్నట్లయితే ఎస్సీ హెూదా కోల్పోతారని గత 75 సంవత్సరాల నుండి తెలియజేస్తూ వస్తున్నామన్నారు.ఈ దేశంలో సిక్కులకు, బౌద్ధులకు కల్పించిన విధంగానే నేడు షెడ్యూల్ క్యాస్ట్ క్రైస్తవులకు షెడ్యూల్ క్యాస్ట్‌గా పరిగణించాలని పాల్ డిమాండ్ చేశారు.బిషప్ శాంతిసాగర్‌మాట్లాడుతూ 1950 రాష్ట్రపతిఆర్డినెన్స్ఇచ్చిన రోజుని బ్లాక్‌డేగా ప్రకటిస్తున్నాం అన్నారు. షెడ్యూల్ కులాలకు క్రైస్తవత్వం పట్ల స్వేచ్ఛ కల్పించకపోవడం ఈ విషయంపై స్పందించాలని తెలియపరిచారు. క్రైస్తవ సంఘ నాయకులు పీవీ రాజు, యెూహాన్ వర్మ రాజ్ అబ్రహం మాట్లాడుతూ ఎస్సీ క్రైస్తవులపై జరుగుతున్న దాడులను ఖండిస్తూ రాబోయే రోజుల్లో న్యాయబద్ధంగా షెడ్యూల్ కులాల క్రైస్తవులకు ఎస్సీ హెూదా కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఎస్సీ సీనియర్ నాయకులు నూకపెయ్యి కార్తీక్ , రాజేష్ తదితరులు హాజరై నవభారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.

# పెద్ద గోపురం చైర్మన్ తూర్పుకాపులకు, చిన్న గోపురం చైర్మన్ ఆర్యవైశ్యులకు..?





**పాలకొల్లు, మేజర్ న్యూస్,** వైయస్సార్సీపి పార్టీ అధికారంలో ఉండగా శ్రీ క్షీర రామలింగేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ పదవికి తూర్పు కాపు సామాజిక వర్గానికి సముచిత స్థానం ఇచ్చారు, ఆనవాయితీగా తెలుగు దేశం పార్టీ అదే మార్గంలో వెళుతుందని, అలాగే శ్రీ అష్టభుజ లక్ష్మీనారాయణ స్వామి దేవస్థానం చైర్మన్ పదవి వైసిపి హయాంలో ఆర్యవైశ్యులకు మాత్రమే ఆనవాయితీగా ఇచ్చారు, ప్రస్తుతం తెలుగుదేశం ప్రభుత్వం అధికారం వచ్చాక చైర్మన్ పదవి ఆర్య వైశ్య సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తున్నారని, కొన్ని సామాజిక వర్గాలను పక్కనపెట్టి ఈ విధంగా నిర్ణయాలు తీసుకోవడంపై పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, జనసేన పార్టీ నాయకులకు పాలకొల్లు లో అంతంత మాత్రమే చిన్న చిన్న పదవులు దక్కుతుందని గుసగుసలు వినిపిస్తున్నాయి,

# ఉచిత బస్సు ప్రయాణానికి సవా లక్ష ఆంక్షలు



**పాలకొల్లు, మేజర్ న్యూస్:** స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఆదివారం పత్రిక సమావేశం జరిగింది, ఈ సందర్భంగా ప్రముఖ న్యాయవాది వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళ విభాగం ప్రధాన కార్యదర్శి కర్ర జయ సరిత మాట్లాడుతూ మహిళలు రాష్ట్రంలో ఒకచోట నుంచి ఇంకో చోటకి వెళ్లడానికి ఉచిత బస్సు సౌకర్యం కలిపిస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం ఉచిత బస్సు సౌకర్యం పైన సవా లక్ష ఆంక్షలు పెట్టి మహిళలను మోసం చేసిందని, అన్నారు, ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రచార కమిటీ పిచ్చేటి కృష్ణాజి , జిల్లా ఉపాధ్యక్షులు జోగాడ ఉమామహేశ్వర రావు ,జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి దేవ రాజేష్ , చేనేత విభాగ అధ్యక్షులు ఏరా మల్లికార్జునుడు , వైయస్సార్సీపీ సీనియర్ నాయకులు మామిడి శెట్టి చిట్టిబాబు , రాపాక శివకుమార్ , వాసన శెట్టి సుబ్బారాయుడు , మహిళా నాయకులుపెచ్చేటి లక్ష్మి,విమల, పసుపులేటికుమారి , పసుపులేటి జ్యోతి తదితరులు పాల్గొన్నారు,

# పెన్షనర్ల సమస్యలు పరిష్కారానికి కృషి : ఎమ్మెల్యే 'ఆరిమిల్లి '



**తణుకు,మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తర్వాత ఎన్ని ఆర్థిక ఇబ్బం దులు ఎదురవుతున్నప్పటికీ ప్రతినెల ఒకటో తేదీన పెన్షన్లు అందించడానికి ముఖ్యమంత్రి చంద్రబాబు కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ చెప్పారు. మున్సిపల్ పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం తణుకులో నిర్వహించిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పెన్షనర్లకు ఎప్పుడు పెన్షన్లు వస్తాయో తెలియని పరిస్థితి ఉండేదని చెప్పారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నర్సింహమూర్తి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడుతూ మున్సిపల్ శాఖలో దీర్ఘకాలికంగా పని చేసి ఎన్నో సేవలు చేసి మున్సిపాల్టీల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. పెన్షన్లు అందుకోవడం లో ఎదురవుతున్న సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. ఉద్యోగులు రిటైర్ అయ్యిన రోజునే వారికి వచ్చే బెనిఫిట్స్ అందించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు పాల్గొన్నారు.

# లక్షలు వృధా - లక్ష్యానికి చెద !





**- పునాదుల్లో నిలిచిన ముదినేపల్లి -1వ సచివాలయం**
**- అసంపూర్తిగా -2వ సచివాలయ భవనం**

**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** సచివాలయ వ్యవస్థకు శ్రీకారం చుట్టిన ఆనాటి ప్రభుత్వంలో ముదినేపల్లి మండలంలో పలు సచివాలయ భవన నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. లక్షలాది రూపాయలతో సచివాలయ భవనాలు, రైతు భరోసా కేంద్రాలు ఒకే చోట నిర్మించేందుకు తీసుకున్న లక్ష్యం కార్యరూపం దాల్చకుండానే నిలిచిపోయాయి. ఇందుకు నిదర్శనంగా ముదినేపల్లి 1,2 సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు. ముదినేపల్లిలో ప్రభుత్వ స్థలంలో నిర్మాణానికి పునాదులు వేశారు.ఇందుకు సంబంధించి ఇటుకలు, చిప్స్ ,ఇసుక నిల్వ చేశారు. రెండేళ్ల నుండి పునాదులతోనే ఉంది. ఇది నిర్మించిన స్థలం గ్రామస్తులు ఉపయోగించుకునే చెరువు కావడం వల్ల అభ్యంతరాలు తెలిపారు. చెరువులో కట్టడం పెద్ద సమస్యగా ఉండడం వల్లనో ఇద్దరు కాంట్రాక్టర్లు దీన్ని అలానే ఉంచేశారు. పునాదుల్లో ఫిల్లర్లకు ఇనుము తుప్పుపట్టి కంప , తూడు , సర్కర్ తుమ్మచెట్లతో అలుముకుంది. ఇది ఇలా ఉండగా ముదినేపల్లి-2 సచివాలయం రెవెన్యూ కార్యాలయ ప్రాంగణంలో అసంపూర్తి కట్టడంగా నిలిసిపోయింది. ఈ రెండు సచివాలయాలకు లక్షలు ఖర్చు చేసిన ప్రజాప్రయోజనం లేకపోవడంతో ఈ గ్రామ ప్రజలు భవన నిర్మాణాలు పూర్తి చేయడం కోసం నిరీక్షిస్తున్నారు. జిల్లా ఉన్నతాధికారులు స్పందించి భవన నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని వారు కోరుతున్నారు.


## పచ్చని మొక్కలు కాదు - పిచ్చి మొక్కలు

**- పట్టించుకోని వ్యవసాయ శాఖ అధికారులు**



**బుట్టాయిగూడెం, మేజర్‌న్యూస్ :** ఈ ఫోటోలో కనపడుతున్న మొక్కలను చూసి హార్టికల్చర్ సెరికల్చర్ సిబ్బంది మొక్కలు పెంచుతున్నారు అనుకుంటున్నారా.. కాదండి మన వ్యవసాయ శాఖ కార్యాలయం ఆవరణలో పెరిగిన పిచ్చి మొక్కలు. చాలా కాలం నుండి ఈ మొక్కలు పెరిగి ఇప్పుడు వృక్షాలుగా మారుతున్నా యియి. సంబంధిత శాఖ అధికార సిబ్బంది పట్టించుకోకపోవడంతో ఆవరణ అంతా పిచ్చి మొక్కలు పెరిగిపోయి అధ్వానంగా తయా రయ్యింది. కేంద్ర ప్రభుత్వం ప్రతి నెల మూడో శనివారం చేపట్టే స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛభారత్ వంటి కార్యక్రమాలు పెట్టిన తుప్పలను తొలగించడానికి అధికార సిబ్బందికి తీరిక లేకుండా పోయిందని రైతులు విమర్శిస్తున్నారు. వ్యవసాయ శాఖ కార్యాలయం ఎదురుగా ఉన్న తుప్పలను తొలగించడానికే తీరిక లేకపోతే రైతుల కోసం పనిచేసే తీరిక ఎక్కడ ఉంటుందని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి తుప్పలను తొలగించేలా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుకుంటున్నారు.

## కె.జగ్గవరం సొసైటీ ఛైర్మన్‌గా బొంతు సత్యనారాయణ



**టీ.నర్సాపురం, మేజర్‌న్యూస్:** కె.జగ్గవరం సొసైటీ ఛైర్మన్‌గా ఎన్నికైన బొంతు సత్యనారాయణ స్వగృహం వద్ద శుభాకాంక్షలు తెలిపిన అభిమానులు. ఈ సందర్భంగా అధ్యక్షులు బొంతు సత్యనారాయణ మాట్లాడుతూ, తన మీద నమ్మకంతో ఈ పదవి కట్టబెట్టినందుకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజుకు, ఆప్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులకు,కూటమి పెద్దలతో పాటు నాకు మద్దతు తెలిపిన ప్రతి ఒక్క నాయకునికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. నా మీద ఉన్న మీ నమ్మకాన్ని ఓం చేయకుండా ఈ సొసైటీ రైతాంగానికి బాగా ఉపయోగపడేలా మా డైరెక్టర్లు. విఘ్నేశ్వరరావు, వెంకటేశ్వరరావు, లతోపాటు రైతు సోదరులు సలహా సూచనలతో మరింత అభివృద్ధి చేసే విధంగా రైతులకు సేవలు అందిస్తానని తెలియపరిచారు.

## రైస్ మిల్ కార్మికులు సమస్యలు పరిష్కరించాలి : సిపిఎం డిమాండ్




**పెంటపాడు, మేజర్ న్యూస్ :** పెంటపాడు ప్రజాసంఘాల కార్యాలయం వద్ద కొలుకుల రమేష్ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా సెక్రటేరియట్ సభ్యులు చింతకాయల బాబురావు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సిరపరుపు రంగారావు చిర్లపుల్లారెడ్డి మాట్లాడుతూ సంవత్సరంలో సార్వ, దాల్వా రెండు సీజన్లో పనులు నాలుగు మాసాలు కూడా ఉండడం లేదని దీనికి కారణం యంత్రాలు ఆధునికరణ చేయడం వల్ల ఎక్కువమంది కూలీలతోనే తక్కువ రోజులు పనిచేయుచున్నారని మిగిలిన కాలంలో వారు బతుకు తెరువు కోసం దూర ప్రాంతాలకు పనుల కోసం వెళుతున్నారని వారు తెలిపారు. రైస్ మిల్ కార్మికులకు సరైన వేతనాలు లేక వారి కుటుంబాలు పోషించడమే కష్టంగా ఉండదని వారు తెలిపారు. వేతన ఒప్పందం రెండు సంవత్సరాలుకు ఒకసారి జరుగుతున్న వేతన ఒప్పందంకి కాల పరిమితి గత మార్చి 31వ తారీకుతో ముగిసిందని ఈ నాలుగు నెలలు దప దపాలుగా చర్చలు జరుపుకున్నప్పటికీ పరిష్కారం కాలేదని వారు తెలిపారు. యూనియన్ అధ్యక్ష కార్యదర్శి కొలుకుల రమేష్ వల్లూరి శ్రీను మరో ఆరుగురుతో కమిటీ ఏర్పడింది. ఈ కమిటీ భవిష్యత్తులో రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ సమస్యల మీద పనిచేయాలని వారు సూచించారు.

## గిరిజన సంక్షేమ బాలికల పాటశాలలో హర్ ఘర్ తిరంగా



**బుట్టాయగూడెం,మేజర్‌న్యూస్:** మండలంలోని తెల్లంవారిగూడెం గ్రామంలోని గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాటశాలలో హర్ ఘర్ తిరంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐ టి డి ఎ ప్రాజెక్ట్ ఆఫీసర్, కె.రాములు నాయక్ పాల్గొని మహాత్మాగాంధీ చిత్రపటానికి పూలమాలు వేశారు. పాటశాలలో ఉపాధ్యాయులు, విద్యార్ధునులతో కలిసి హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. పాటశాలలో విద్యార్ధునులు వేసిన ముగ్గులను పరిశీలించినారు. ఈ కార్యక్రమంలో డి.డి ఎన్. శ్రీవిద్య,ఈ ఈ టి..లత,ఏ.టి.డబ్ల్యూ ఒ జె..జనార్దన్, ఏ.యం.ఓ కె..సిరమయ్య,పాటశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్ధునులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమానికి సొసైటీలు కృషి చేయాలి : ఎమ్మెల్యే 'ఆరిమిల్లి '



**తణుకు,మేజర్‌న్యూస్ :** రైతులు ఆర్ధికంగా నిలదొక్కుకునేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు కృషి చేయాలని ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ కోరారు.ఆదివారం తణుకు మండలం వేల్పూరు పీఏసీఎస్ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే రాధాకృష్ణ మాట్లాడారు. కూటమి ప్రభుత్వంలో సొసైటీల బలోపేతానికి చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. సొసైటీ ఛైర్మన్‌గా పెనుమర్తి మోహన్, సభ్యులుగా వీరవల్లి ఆంజనేయులు,పెన్నాడ గణేష్‌లతో జిల్లా సహకార అధికారి ఆరిమిల్లి శ్రీనివాస్ ప్రమాణస్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో వేల్పూరు మాజీ సర్పంచ్ పెనుమర్తి సోమసూర్యచంద్రరావు (దత్తుడు), ప్రస్తుత సర్పంచ్ విశ్వనాథం కృష్ణవేణి, ఉప సర్పంచ్ గుణ్ణం రాజారావు, నాయకులు ఆరిమిల్లి రాము, చిట్టూరి సునంద, వల్లూరి రామ్‌మోహన్ రావు, రెడ్డి నరేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## సానబోయిన గోపాలకృష్ణ పార్టీకి, ప్రజలకు చేసిన సేవలు గొప్పవి



**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** మాజీ ఏఎంసి ఛైర్మన్‌గా, బీసీ సంఘ నాయకునిగా సానబోయిన గోపాలకృష్ణ పార్టీకి, ప్రజలకు చేసిన సేవలు గొప్పవని మాజీ మంత్రి,ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. ఆదివారం మండలం లోని మల్లిపూడి గ్రామంలో జరిగిన సానబోయిన సంస్మరణ కార్యక్రమంలోఆయన పాల్గొని నివాళులు తెలిపారు.అనారోగ్యం గా ఉన్నా తన గెలుపుకు ఎంతో కృషి చేశారని, ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం సానబోయిన పని చేసారని అన్నారు.ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు నివాళులు తెలుపుతూ మాట్లాడారు.టీడీపి మండల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వెలగలబుల్లి రామిరెడ్డి, జి.మురళీ మోహన్, క్లస్టర్ కన్వీనర్ చింతపల్లి గోపాల కృష్ణ, జుత్తిగ సొసైటీ ఛైర్మన్ వీరవల్లిరాంబాబు, స్థానిక ప్రాముఖులు జి.సుందర రామిరెడ్డి,వీరవల్లి సత్యనారాయణ, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ కేవలం విద్యార్థి సంఘం మాత్రమే కాదు







– జాతి నిర్మాణానికి కృషి చేసే గొప్ప సంస్థ

– కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయమంత్రి శ్రీనివాస వర్మ

**భీమవరం,మేజర్ న్యూస్:** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కేవలం విద్యార్థి సంఘం మాత్రమే కాదని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంతో పాటు సమాజంలో సమూల మార్పుకు కృషి చేస్తున్న గొప్ప సంస్థ అని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమలశాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. ఏబీవీపీ ఆధ్వర్యంలో భీమవరంలోని ఛాంబర్ ఆఫ్ కామర్స్‌లో రెండు రోజుల పాటు జరుగుతున్న రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు ఆదివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షులు నూజిల్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశాలకు ముఖ్య అతిథిగా హాజరైన శ్రీనివాస వర్మ ఏబీవీపీ కార్యకర్తలను ఉద్దేశించి ప్రసంగించారు. స్వాతంత్ర ఉద్యమ సమయంలో 'రెండో బార్దోలీ'గా పిలవబడిన చారిత్రక పట్టణం భీమవరంలో ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలు జరగడం సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. విద్యార్థి దశలో సంఘ శాఖకు వెళ్లేవాడినని కానీ ఏబీవీపీలో పనిచేయలేకపోయాననే బాధ తన జీవితంలో ఇప్పటికీ వెంటాడుతొందని శ్రీనివాస వర్మ అన్నారు. అయితే బీజేవైఎం జిల్లా అధ్యక్షుడిగా పనిచేసే సమయంలో ఏబీవీపీ నాయకులతో కలిసి పలు సందర్భాల్లో యువకులు, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి పనిచేశానన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కలలుగన్న వికసిత భారత్ 2047 లక్ష్య సాధనలో ప్రతి ఒక్క విద్యార్థి నాయకులు భాగస్వామి కావాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. అఖిలభారతీయ సహ సంఘటన మంత్రి బాలకృష్ణ, జాతీయ కార్యదర్శి శ్రావణ బి రాజ్,దక్షిణ మధ్య క్షత్రియ సంఘటన మంత్రి శివ కుమార్, బీవీపీ రాష్ట్ర కార్యదర్శి యాగంటి వెంకట గోపి,ఏబీవీపీ ప్రాంత సంఘటన కార్యదర్శి సుమన్, ఏబీవీపీ ప్రాంత సహ సంఘటన కార్యదర్శి సుబ్బరాజు,మురళీ కృష్ణంరాజు,జ్వాలా శ్రీనివాస్, కలిదిండి వినోద్ వర్మ, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.ఈ రాష్ట్ర కార్యవర్గ సమావేశాలకు రాష్ట్ర నలుమూలల నుండి సుమారు 250 మందికి పైగా ఏబీవీపీ నాయకులు హాజరయ్యారు.

# ఎంఈఓలకు సమాన గౌరవం ఇవ్వాలి



**పెంటపాడు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో స్కూల్ అసిస్టెంట్లుగా పనిచేస్తున్న వారిని ఎంఈఓ.1గా గజిటెడ్ ఆఫీసర్గా పదోన్నతి ఇచ్చి ఎఫ్ఏసీలుగా నియమించడం నిభంధన లకు విరుద్ధం అని ఎంఈఓలను సమానంగా అధికారాలు ఇచ్చి గౌరవించాలని ఎంఈఓ 2 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టీవీ రామ కృష్ణ డిమాండ్ చేశారు.డిడివోగా పాఠశాలల హెచ్ఎం లు గా పనిచేస్తున్న వారిని ప్రభుత్వం పరిపాలన సౌలభ్యం కోసం ఎంఈఓ 2లుగా నియమించి, విధి నిర్వహణలో వ్యత్యాసాలు చూపించడం అమానుషం అన్నారు. ఇద్దరికీ సరి సమ బాధ్యతలు అప్పగించాలని మండల విద్యాశాఖ అధికారి 1,2 అని పేర్లు పెట్టడం తగదన్నారు. నాన్ డిడిఓలుగా ఉన్న వారిని ఎంఈఓ 1లుగా నియమించి, ఎంఈఓ 2 కంటే అదనపు హోదా ఇవ్వడం ఎంతవరకు సమంజసం అని టివి రామకృష్ణ ప్రశ్నించారు. మండల వనరుల కేంద్రానికి వస్తున్న నిధులను ఇద్దరు మండల విద్యాశాఖ అధికారుల జాయింట్ అకౌంట్ లో వేయాలన్నారు. క్లస్టర్ హెచ్ఎం లకు ఆయా పరిధిలోని ఉపాధ్యాయుల సర్వీసు, జీతాల బాధ్యతలు అప్పగిస్తే వారికి తలకుమించిన భారం అవుతుందన్నారు. అలా కాక మండలంలోని క్లస్టర్లను చెరి సగం గా విభజించి ఇద్దరు మండల విద్యాశాఖ అధికారులకు అప్పగించాలని ఎంఈఓ 2 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు టీవీ రామకృష్ణ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలతో వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం

– 13న క్విట్ కార్పొరేట్ నిరసన కార్యక్రమాలను జయప్రదం చేయండి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** కేంద్ర మోడీ ప్రభుత్వం చేసుకుంటున్న విదేశీ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలతో దేశ వ్యవసాయ రంగానికి తీవ్ర నష్టం జరుగుతున్నదని రైతు సంఘాలు, కార్మిక సంఘాల నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఈనెల 13న సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల సమన్వయ కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు క్విట్ కార్పోరేట్స్ నిరసన కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఆదివారం ఏలూరు అన్నే భవనంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘాల సమన్వయ జిల్లా కమిటీ, కార్మిక సంఘాల జిల్లా సమరయ కమిటీ సంయుక్త సమావేశం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కట్టా భాస్కరరావు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి డి.ఎన్.వి.డి ప్రసాద్, కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా నాయకులు రాజనాల రామ్మోహనరావు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస డాంగే, జిల్లా నాయకులు పుప్పాల కన్నబాబు, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి.రామకృష్ణ మాట్లాడారు.ట్రంప్, మోడీ స్వేచ్ఛ వాణిజ్య ఒప్పందాలను వ్యతిరేకిస్తూ రైతాంగం, కార్మికులు పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయాలని కోరారు. ఈ మేరకు గాంధీనగర్ ప్రెస్ క్లబ్‌లో శనివారం రాష్ట్ర రైతు సంఘాల నాయకుల సమావేశం జరిగింది. స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల వలన భారత వ్యవసాయ రంగానికి తీవ్ర ప్రమాదం ఏర్పడిందన్నారు.క్విట్ కార్పొరేట్ నిరసన కార్యక్రమం ఏలూరులో 13వ తేదీ ఉదయం 10 గంటలకు పాత బస్టాండ్ సెంటర్లో జరుగుతుందని, జిల్లాలో మిగిలిన అనేక ప్రాంతాల్లో నిరసన కార్యక్రమాలు జరుగుతాయని నాయకులు ప్రకటించారు.

# పామాయిల్ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి




**ఏలూరు,మేజర్ న్యూస్ :** పామాయిల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పి రామకృష్ణ డిమాండ్ చేశారు. ఆదివారం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక అన్నే వెంకటేశ్వర భవనంలో సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.జీవరత్నం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా రామకృష్ణ మాట్లాడుతూ జిల్లాలో సుమారు పదివేల మంది పామాయిల్ గెలలు, మట్టలు కోసే కార్మికులు ఉన్నారని వారికి రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. వీరితోపాటు లోడింగ్,అన్లోడింగ్ చేసే కార్మికులు మరో రెండు వేల మంది పైగా ఉంటారని తెలిపారు. వీరందరినీ రాష్ట్ర ప్రభుత్వం, కార్మిక శాఖ కార్మికులుగా గుర్తించాలని, కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే జిల్లాలో టీ.నర్సాపురం, చింతలపూడి, జంగారెడ్డిగూడెం, జీలుగుమిల్లి తదితర మండలాల్లో పామాయిల్ కార్మికులు గెలలు కోస్తూ విద్యుత్ షాక్ గురై తోటల్లో విషపు పాములు, పురుగులు కాటేయడంతో చాలా మంది కార్మికులు చనిపోవడం, వికలాంగులుగా మారడం జరుగుతుందన్నారు. ప్రమాదాలు గురైన కార్మికులకు 25 లక్షల ఎక్ గ్రేషియా ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా నాయకులు తామా ముత్యాలమ్మ, ఎస్ మహంకాళి రావు, వై నాగేంద్రరావు, జి వెంకట్రావు, కారం నాగ దుర్గ, సాయికృష్ణ, ప్రభాకర్, సీత తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ఎస్పి చేపట్టిన వినూత్న కార్యక్రమం




ఏలూరు,మేజర్ న్యూస్ : మీ ఇంట్లో మీరు వాడకుండా ఉన్న బట్టలు ఎలక్ట్రానిక్ వస్తువులు బొమ్మలు ఓ ప్రక్కన పడి ఉన్నాయా అయితే వాటిని వేరే వారు వినియోగించుకుని అవకాశాన్ని మీరు కల్పించండి అలాగే మీకు కావలసిన వస్తువులు ఏమన్నా ఉంటే వాటిని ఉచితంగా తీసుకోండి ఈ ప్రక్రియకు ఏలూరు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ ఆదివారం శ్రీకారం చుట్టారు. పోలీస్ పెట్రోల్ బంక్ లో కైండ్నెస్ వాల్ పేరుతో ఒక ప్రత్యేక అల్మారాను ఏర్పాటు చేశారు. ఈ అల్మారా ప్రత్యేకత ఏమిటంటే మీకు ఉపయోగం లేని వినియోగంలో లేని వస్తువులు బట్టలు గాని బొమ్మలు గాని ఎలక్ట్రానిక్ వస్తువులు గాని ఇతర ఏ వస్తువులు అయినా ఈ అల్మారాలో పెట్టవచ్చు అయితే అప్పటికే ఈ అల్మారాలో ఏవైనా వస్తువులు పెట్టి ఉంటే అవి మీకు అవసరమైతే వాటిని ఉచితంగా తీసుకుని వెళ్లి మీరు వినియోగించుకోవచ్చు.

ఇది ఈ కైండ్ నెస్ వాల్ ప్రత్యేకత. ఇప్పటివరకు జిల్లా ఎస్పీ ప్రతాప్ శివ కిషోర్ జిల్లా జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డిలు సంయుక్తంగా టేక్ ఏ బుక్ గివ్ ఏ బుక్ పేరుతో పుస్తకాల మార్పిడి విధానానికి శ్రీకారం చుట్టారు,మరి కొత్తగా ఇలా బట్టలు బొమ్మలు ఎలక్ట్రానిక్ వస్తువులు మార్పిడి విధానానికి శ్రీకారం చుట్టారు,ఎప్పుడు తాతల తండ్రుల కాలంలో ఈ వస్తువు మార్పిడి విధానం కొనసాగేది ,మీ వద్ద ఉన్న వస్తువులు మాకు ఇచ్చి మా వద్ద వస్తువులు మీరు పట్టుకెళ్లే ప్రక్రియ,ఈ ప్రక్రియకు ప్రజల వద్ద నుండి మిశ్రమ స్పందన లభిస్తుంది. కొందరు బాలలు ఈ అల్మారాలో ఉన్న బట్టలను ఉచితంగా తీసుకు వెళ్తూ తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. వారు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.

# అన్ని వర్గాలను అణగదొక్కిన జగన్‌మోహన్‌రెడ్డి





- ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ
- అత్తిలి ఏఎంసీ ఛైర్మన్ దాసం ప్రసాద్ ప్రమాణస్వీకారం
- పాల్గొన్న తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్

**అత్తిలి,మేజర్‌న్యూస్ :** అధికార దాహంతో గత అయిదేళ్ల కాలంలో అన్ని వర్గాలకు అణగదొక్కిన జగన్‌మోహన్‌రెడ్డి బడుగు బలహీన వర్గాలపై దాడులు చేయించారని తణుకు ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని వర్గాలకు పెద్దపీట వేస్తూ తెలుగుదేశం, జనసేన, బీజేపీ నేతలు, కార్యకర్తలకు పదవులు కట్టబెడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ఘనత చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్‌లకే చెందుతుందని అన్నారు. అత్తిలి మార్కెట్ కమిటీ నూతన ఛైర్మన్‌గా దాసం ప్రసాద్, వైస్ ఛైర్మన్ కడలి రామాంజనేయులుతోపాటు పాటు కమిటీ సభ్యులు ఆదివారం ప్రమాణస్వీకారం చేశారు. అత్తిలి మార్కెట్ యార్డ్ కమిటీ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే రాధాకృష్ణ అధ్యక్షత వహించి మాట్లాడారు. రాష్ట్ర భవిష్యత్తులను సర్వనాశనం చేసిన జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ఆర్థిక ఇబ్బందుల్లోకి నెట్టారని విమర్శించారు. దేశ ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్‌లు కూటమిగా ఏర్పడి రాష్ట్రంలో దుర్మార్గమైన పాలనను తరిమికొట్టడంతోపాటు రాష్ట్ర పునర్నిర్మాణానికి బాట వేశారని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తూ సంక్షేమం, అభివృద్ధి ఏకకాలంలో అమలు చేస్తున్నారని చెప్పారు.

**- సిగ్గులేని వైసీపీ నేతలు : ఎమ్మెల్యే బొలిశెట్టి** -రాష్ట్రంలో మరోసారి జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వస్తే రాష్ట్రం సర్వనాశనం అవుతుందని భావించి చంద్రబాబు అవసరం ఉందని భావించిన ప్రజలు కూటమికి అధికారం కట్టబెట్టారని తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. గత ప్రభుత్వ హయాంలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని చెప్పారు. దొంగలుగా నిరూపణ అయ్యాక కూడా సిగ్గు లేకుండా వైసీపీ నాయకులు రోడ్డెక్కి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. రూ.కోట్లు మేర ప్రజాధనం దోచుకున్నారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో కనీసం జగన్‌మోహన్‌రెడ్డి కూడా గెలుస్తాడనే నమ్మకం లేదన్నారు.

**- రైతులకు అండగా ఉంటా:** దాసం ప్రసాద్ -అత్తిలి మండలంలోని రైతులకు 24 గంటల పాటు అందుబాటులో ఉంటూ వారికి ఏకష్టం వచ్చినా ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ సహకారంతో తన వంతు సహకారం అందిస్తానని నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన అత్తిలి ఏఎంసీ ఛైర్మన్ దాసం ప్రసాద్ పేర్కొన్నారు. కేవలం రైతులకు అండగా ఉండాలనే ఉద్దేశం లేదని మార్కెట్ కమిటీ ఛైర్మన్ పదవి స్వీకరించానని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారంతో రైతులకు ఇబ్బందులు లేకుండా పుంత రోడ్ల నిర్మాణానికి చర్యలు తీసుకుంటానని చెప్పారు. అంతకు ముందు దాసం ప్రసాద్ కార్యాలయం నుంచి భారీ బైక్ ర్యాలీతో సభాస్థలికి చేరుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి పీతల సుజాత, టిడిపి జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, తణుకు మున్సిపల్ మాజీ ఛైర్మన్ డాక్టర్ దొమ్మేటి వెంకట సుధాకర్, తణుకు ఏఎంసీ ఛైర్మన్ కొండేటి శివ,అత్తిలి మాజీ ఏఎంసీ ఛైర్మన్ దాసం బాబ్జి,విత్తంశెట్టి సత్తిబాబు,విత్తంశెట్టి నాగవెంకట్,కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరి మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం

**లింగపాలెం,మేజర్‌న్యూస్ :** మండలంలోని సుందర్రావుపేట గ్రామంలో ఆదివారం నుండి విఘ్నేశ్వరి మెమోరియల్ వాలీబాల్ టోర్నమెంట్, దేవరపల్లి విఘ్నేశ్వరి 29వ జయంతి సందర్భంగా ఎనిమిది సంవత్సరాల నుండి ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుంది. ఈ టోర్నమెంట్ కి ముఖ్య అతిథులుగా లిచింతలపూడి సర్కిల్ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, ధర్మాజీగూడెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకన్న బాబు, టాస్ వేసి గేమ్ ని ప్రారంభించారు, ఫస్టు టీములుగా చింతలపూడి, కొండలరావుపాలెం టీములో బరిలో తలపడ్డాయి, సీఐ క్రాంతి కుమార్ ఎస్సై వెంకన్న బాబు వాలీబాల్ ఆడి యువతను ప్రోత్సహించారు వారు మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకి బానిసలు కాకుండా ఇలాంటి క్రీడలపై దృష్టి పెట్టి మంచి ఆరోగ్యంగా ఉండాలని యువత బాగా చదువు కోవాలని ఉన్నతమైన స్థానాల్లో ఉండాలని వారు తెలిపారు. దేవరపల్లి తంబి కుమార్



మాట్లాడుతూ నా భార్య విఘ్నేశ్వరి పుట్టినరోజు సందర్భంగా ప్రతి సంవత్సరం టోర్నమెంట్ నిర్వహించడంజరుగుతుందిఅని తెలియపరిచారు. ఈకార్యక్రమంలో సుందర్రావుపేట యూత్ కుర్రవాళ్ళు పాల్గొన్నారు.

# రజకులను ఎస్.సి. జాబితాలో చేర్చాలి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** రజకులను ఎస్.సి. జాబితాలో చేర్చాలని ఆంధ్రప్రదేశ్ రజక చైతన్య సేవా సంస్థ ఉమ్మడి పశ్చిమ గోదావరిజిల్లా అధ్యక్షులు జొన్నాడ శ్రీనివాస్ డిమాండ్ చేసారు. ఆదివారం రజక చైతన్య సేవా సంస్థ తాడేపల్లిగూడెం నియోజక వర్గ సమావేశం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ బిసి(ఎ)లో ఉన్న రజకులను ఎస్.సి.జాబితాలో చేరేందుకు రాష్ట్రప్రభుత్వం శాసన సభలో తీర్మానంచేసి వెంటనే కేంద్రానికి పంపాలని డిమాండ్ చేసారు. బి.సి(ఎ)లో జనాబా రీత్యా రాష్ట్రంలో 2 వ స్థానంలో ఉన్న రజకులు విద్యా ఉద్యోగ, ఆర్థిక రంగాలలో వెనుక బడి ఉన్నారన్నారు. ఈ సమావేశానికి సభాధ్యక్షులుగా నియోజ కవర్గ అధ్యక్షులు భోగెల్లి రాంబాబు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో తాడేపల్లిగూడెం రూరల్ మండలం తాడేపల్లిగూడెం పట్టణ కమిటి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తాడేపల్లి గూడెం పట్టణ కమిటి అధ్యక్షులుగా నారాయణపురపు నరసింహారావు, వైస్ ప్రెసిడెంట్ సోమనరపు రాము, సెక్రటరీగా కట్టుంగ నరసింహం,జాయింట్ సెక్రటరీగా మానేపల్లి సత్యనారాయణ, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కోటిచుక్కల రామావతారం, కోశాధికారిగా మడిచర్ల సుబ్బారావు ఎన్నికయ్యారు. తాడేపల్లిగూడెం రూరల్ మండల కమిటి అధ్యక్షులుగా పోలవరపు భీమ సతీష్, వైస్ ప్రెసిడెంట్‌గా గుంటుపల్లి సత్యనారాయణ (వీరబాబు), సెక్రటరీగా తీపర్తి నాగరాజు, కోశాధికారిగా పంగిడి ఏడుకొండలు ఎన్నికయ్యారు.

## కష్టపడితే సాధించలేనిది లేదని నిరూపించిన హోంగార్డు శ్రీను



**కైకలూరు/మండవల్లి,మేజర్ న్యూస్ :** ప్రస్తుతం మండవల్లి పోలీస్ స్టేషన్లో హోంగార్డుగా పనిచేస్తున్న శ్రీనివాస రావు, ఇటీవల కానిస్టేబుల్స్ పరీక్షలలో సాధించి సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైనందుకు గాను కైకలూరు రూరల్ సీఐ వి రవికుమార్ శ్రీనివాసరావును అభినందించి సన్మానించడం జరిగింది. 2012 సంవత్సరంలో ఉమ్మడి కృష్ణాజిల్లా హోంగార్డుగా ఎంపికైన తరువాత కైకలూరు రూరల్ పోలీస్ స్టేషన్, మండవల్లి పోలీస్ స్టేషన్, విజయవాడ విటిపి ఎస్,కైకలూరు సిడబ్ల్యూసిలలో పనిచేశారు. శ్రీనివాసరావు పనిచేసిన ప్రతిచోట ఎంతో డిస్ప్లిన్‌గా ఉండి, అధికారుల ప్రశంసలు పొందేవారు. ఒకవైపు హోంగార్డుగా పని చేయుచు మరోవైపు కానిస్టేబుల్ పరీక్షలు కోసం ఎంతో శ్రమించి కష్ట పడి చదివి ఉత్తీర్ణత సాధించారు. సివిల్ కానిస్టేబుల్‌గా ఎంపికైన ఎన్.వి.శ్రీనివాసరావును కైకలూరు సర్కిల్లో ఉన్న అధికారులు, సిబ్బంది అభినందించినారు.

## జన సైనికుడి కుటుంబానికి అండగా నిలిచిన జనసేన నాయకులు



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం సవిత్రుపేట 15వ వార్డు జనసేనికుడు గంధం నాగేంద్ర అకాల మరణాన్ని అనంతరం ఆ కుటుంబ ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా కుటుంబ సభ్యులకు రూ.1లక్ష రూపాయల అర్ధికసాయాన్ని అందించిన యువనేత బొలిశెట్టి రాజేష్, తోట రాజా, నీలిపాల దినేష్, సవిత్రుపేట జనసైనికులు. జనసేన కార్యకర్తలు. గతంలో శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ 1,50వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. వారి పిలుపునందుకుని పైబొయిన వెంకట రామయ్య 50 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. జనసేన పార్టీ తరపున మొత్తం 3లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆ కుటుంబానికి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సవిత్రుపేట 15వ వార్డు ఇన్చార్జి అడబాల రామారావు, పత్యాల వెంకన్న, వాసా శ్రీను, మద్దూరి శ్రీను,సోమరౌతు పద్దరాజు, సమయం ప్రసాదు, గారపాటి వేణు, చుక్క ప్రసాదు, పల్లెల మహి, జానకి నాని, లోకరెడ్డి శివ గణేష్ వాసా కౌశిక్, వాసా సాయి కమల్, సవిత్రుపేట జన సైనికులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## నేడు మంత్రి నిమ్మల రామానాయుడు తణుకు పర్యాటన



**తణుకు మేజర్ న్యూస్ :** రాష్ట్ర మంత్రి నిమ్మల రామానాయుడు సోమవారం తణుకు నియోజకవర్గంలో పర్యటించనున్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. తణుకు మండలం దువ్వ గ్రామంలో రూ.కోటి విలువైన అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. అనంతరం తణుకు పట్టణంలోని వీకే కన్వెన్షన్ హాలులో జరిగే ఏఎంసీ ఛైర్మన్ కొండేటి శివ, పాలకవర్గం ప్రమాణ స్వీకారం కార్యక్రమంలో మంత్రి నిమ్మల పాల్గొంటారని విరించారు.ఎమ్మెల్యే ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని వివరించారు.